# 7

# *YAHWEH*: "యెహోవా"

దేవుని అసలైన పేరు యెహోవాయే. ఇశ్రాయేలీయులను ఐగుప్తు దాస్యంనుండి వెలుపలికి నడిపించుటకు అతని పిలిచినప్పుడు, దేవుడు మోషేకు బయలుపరచిన నామమదే. యెహోవా మోషేకు యిలా సెలవిచ్చాడు, "... నిరంతరము నా నామము ఇదే, తరతరములకు ఇది నా జ్ఞాపకార్థక నామము" (నిర్గమ. 3:15).

"యెహోవా" అనేది నాల్గు హెబ్రీ అక్షరాలను "YHWH" తర్జుమా చేయడానికి జరిగిన ప్రయత్నమే. ఈ అక్షరాలు ఇంగ్లీషు తర్జుమాలోనికి వేర్వేరైన మార్గాలలో తేబడ్డాయి. The King James Version, the Revised Standard Version, and the New American Standard Bible (updated edition) "LORD" అనే పదాన్ని (అన్ని పెద్ద అచ్చులోనే) ఉపయోగించాయి, American Standard Version "Jehovah" అనే పదం ఉపయోగిస్తుంది. కరక్టయిన (సరియైన) తర్జుమా "Jehovah" అని బైబిలు పండితుల్లో ఎక్కువమంది తలంచుతారు. దేవునికున్న ఏ ఇతర పేర్లన్నింటికంటె (బిరుదులు) వ్యక్తిగతమైన ఈ పేరు (నిర్గమ. 3:15), ఎక్కువగా వస్తూ, 6,823 సార్లు పాత నిబంధనలో అది కన్పిస్తుంది. "Jehovah" యెహోవా అనే పేరుకు యింకా ఏదైనా జతచేసి ఉపయోగించినప్పుడు, ఆ మాటలకు ఇంకా అధికమైన అర్థం వస్తుంది.

## *YAHWEH 'ELOHIM*: "యెహోవా దేవుడు"

### "యెహోవా" అనే బైబిలు తొలి ప్రయోగం

దేవుని వర్ణించడానికి "యెహోవా" అనే పదం యొక్క ప్రత్యక్షత *'Elohim* అనే పదంతో వస్తుంది. దీన్ని మనం గత పాఠంలో పరిశీలించాం. "దేవుడైన యెహోవా [*Jehovah 'Elohim*] భూమిని ఆకాశమును చేసిన దినమందు భూమ్యాకాశములు సృజించబడినప్పుడు వాటి వాటి ఉత్పత్తి క్రమము ఇదే" అని మనం ఆది. 2:4లో చదువుతాం.

ఆది. 1:1–2:3లో "దేవుడు" అనే పదాన్ని మోషే ముప్పై నాలుగు సార్లు ఉపయోగించాడు. అప్పుడు "యెహోవా" అనే పేరును అతడు పరిచయం చేసి, "దేవుడు" అనే పదంతో కలిపి ఆది. 2:4–3:24లో పందొమ్మిది సార్లు ఉపయోగించాడు. "దేవుడు" అనడంనుండి సంపూర్ణంగా "దేవుడైన యెహోవా" అని సడన్‌గా మార్పు చెందడం యిద్దరు లేఖకులను సూచిస్తుందని భావించారు. ఆలాటి ఆలోచన ఆదికాండం యొక్క ఏకత్వానికి అఖండతకు అంతరాయం కలిగించి, కాండపంచకానికి మోషేను లేఖకునిగా సూచించిన ప్రభువైన యేసు మాటలను అగౌరవించినట్లౌతుంది (యోహాను 5:46, 47). తన పేర్లను కనిపించినట్టుగానే రాయించడంలో దేవుడొక ఉద్దేశాన్ని కలిగి ఉన్నాడనేది సమంజసం.

దైవికమైన ఉద్దేశం ప్రత్యేకించి చెప్పబడలేదు, కాని "యెహోవా" అనే దేవునియొక్క వ్యక్తిగతమైన పేరు దైవ మానవుల మధ్య యెహోవాకు మరియు ఆదాముకు మధ్యగల వ్యక్తిగతమైన సంబంధాల సందర్భంలో తొలిగా వస్తుంది. యెహోవా ఆదాము నాసికారంధ్రములలో ఊదిన సంగతి, తోటను సృజించినది, తోటలో నడిచినది, హవ్వను నిర్మించినది, ఆదాము హవ్వలతో నేరుగా సంభాషించినది ఆదికాండం 2 తెలియజేస్తుంది. జాగరూకతతో వ్రాయబడిన బైబిలు దేవుని గూర్చిన బహుగా తగిన వర్ణనలు సరిగ్గా సరియైన చోట్లనే వినియోగించినదని తలంచడం న్యాయసమ్మతంగా గోచరిస్తుంది.

### "యెహోవా"ను గూర్చిన అర్థం బయలుపరచబడుట

ఆదాము కాలం తరువాత "యెహోవా" అనే నామము యొక్క అర్థాన్ని సంపూర్ణంగా బయలుపరచడానికి, ఎందుకోగాని, దేవుడు వందలకొలది సంవత్సరాలు వేచియున్నాడు. ప్రాచీనుల మధ్య[1] అది బహు తరచుగా ఉపయోగంలో ఉన్నా, హోరేబు పర్వతంమీద అగ్ని జ్వాలలో మోషేతో మాట్లాడేవరకు ఆ పేరుయొక్క భావాన్ని దేవుడు సంపూర్ణంగా బయలుపరచలేదు. ఐగుప్తులోనుండి ఇశ్రాయేలీయులను నడిపించడానికి అరేబియాను విడిచిపొమ్మని మోషే ఆజ్ఞాపింపబడినప్పుడు, ఇశ్రాయేలీయులు దేవుని పేరును తెలిసికో గోరుతారు అని అతడు ఆయనకు విన్నవించుకుంటాడు. అప్పుడు "యెహోవా" అని ఆయన పేరును ప్రత్యేకించి చెప్పడం మాత్రమే గాక (నిర్గమ. 3:15), "ఉన్నవాడను అనువాడనై యున్నానని" (నిర్గమ. 3:14), లేక "నేను ఉన్నాను గనుక నేను ఉన్నాను" అని కూడా ఆయన వివరించాడు.

పితరులతో ఆయనకు అతి సన్నిహితంగా ఉన్నవారికి సహితం దేవుని నామముయొక్క నిర్వచనాన్ని ఆయన ప్రసాదించలేదు. *'El Shaddai*, "సర్వశక్తిగల దేవుడు" అనే ప్రయోగంతోనే వారు ఎక్కువ పరిచయం గలవారైయున్నారు; కాని, "... యెహోవా అను నా నామమున నేను వారికి తెలియబడలేదు" అని దేవుడు తెలిపాడు (నిర్గమ. 6:3). ఏదియెలాగున్నా, ఈ సందర్భంలో, మోషేయొక్క మనవిని ఆలకించి, ఇశ్రాయేలు యొక్క విశ్వాసాన్ని పొందడానికిగాను, దేవుడు మొదటిసారిగా తన పేరుయొక్క సంపూర్ణమైన భావాన్ని తెలియజేశాడు.

"యెహోవా" అనే పేరు యొక్క నిర్వచనం మోషేకును, ఇశ్రాయేలీయులకును స్పష్టంగా యివ్వబడినప్పటికిని – అది దేవుని యొక్క గూఢమైన సంగతులకు – చెందినదే – యింకను చెందుతుంది. కలిగించేవాడు లేకుండ ఉండువాని (Being) స్వభావాన్ని ఏ నరుడు గ్రహించలేడు. ఆరంభం లేకుండ, జీవుడు స్వయంభవుడై ఎలా ఉంటాడో ఏ నరుడును వివరించలేడు. ప్రతిదానికి ఒక కారణముండాలి, కడపటిగా ప్రతిదాని యొక్క చిట్టచివరి కారణం దేవుడు; అయితే దేవునికి మాత్రం కారణం లేదు. ఆయన కలిగింప బడని కారణమైయున్నాడు.

దేవుడు ఎలా వచ్చాడని తండ్రిని తన బిడ్డ అడిగితే, తండ్రి సమాధానం చెప్పలేని ప్రశ్నను బిడ్డ అడుగుతున్నాడన్న మాట. "ఆయన దేవుడైయున్నందున" అని అతని తండ్రి జవాబు యిచ్చినప్పుడు, తాను వెళ్లగలిగినంత వెనుకకు వెళ్లాడు, దేవుడు మోషేతో ఎంత వెనుకకు వెళ్లాడో అంత. "నేను ఉనికిలో ఉన్నాను ఎందుకంటే నేను ఉనికిలో ఉన్నా; నేను ఎవరైయున్నానో ఆయననే గనుక నేను ఉన్నాను" అని అర్థాన్ని వివరించవచ్చు. దేవుని యొక్క అసలైన స్వభావం స్వయంగా ఉన్నవాడైయుండడమే. దీనిని వివరించలేం; దీనిని విశ్వాసంవలన

అంగీకరించవలసిందే. దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడని నమ్మాలి (హెబ్రీ. 11:6), అంతేగాని ఎందుకు లేక ఎలా ఆయన ఉన్నాడో అతడు తెలిసికోలేడు.

దేవుడు ఎలా ఉనికిలోనికి వచ్చాడో ఇశ్రాయేలీయులు ఎరుగలేకపోయారు, కాని వారు మోషే మాటలను విన్నారు, అతడు చేసిన అద్భుత కార్యాలను చూచారు, దేవుడు ఉన్నవాడు గనుక ఆయన ఉన్నాడని వారు విశ్వసించారు. వారు తలలు వంచి నమస్కారం చేశారు (నిర్గమ. 4:31). అలాగే, దేవుడు ఎలా ఉనికిలోనికి వచ్చాడో మనం ఎరుగలేం; కాని జీవమనే కృపావరాన్ని మనం ఘనంగా ఎంచినట్లయితే, మనం అంగీకరించి, వందనము చేసి, ఆరాధించి, ఎవనియందు మనము జీవించుతున్నామో, ఉనికి కలిగి చలించుచున్నామో, ఎవనివలన సమస్తమును కలిగెనో ఆయన్ను మనం సేవిస్తాం.

**యేసు యెహోవాయే**

నజరేయుడగు యేసు నరునికంటె అధికుడనే ఆలోచన బహుగా పులకరింపజేయునదై యుంది. భౌతికంగా యూదుల వంశ కర్తలకు చెందిన మర్త్యుడగు నరుడే అయ్యున్నా – నరులందరి కంటె వేరైనవాడై – బేత్లెహేములో తన అవతారానికి ముందుగానే ఆయన ఉన్నాడు. బేత్లెహేము సంభవానికి రెండువేల సంవత్సరాలు ముందుగానున్న అబ్రాహాము నకు ముందటివాడైయుండి, *Logos*, వాక్యముగా, దేవుడుగా యేసు ఉన్నాడు (యోహాను 1:1-3). దేవుడు తన్ను గుర్తింపజేసికొనడానికి మోషేతో ఎలా పలికాడో, యెరూషలేములోని యూదులతో మాట్లాడుతూ, ఈయన కూడా తన్ను గూర్చి అదే భాష ఉపయోగించాడు, “నేనున్నాను” (యోహాను 8:58).

అబ్రాహాము దినాలకు ఎంతో ముందుగా, “పురాతన కాలము మొదలుకొని శాశ్వత కాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను” అని ప్రభువైన యేసును గూర్చి వర్ణింపబడింది (మీకా 5:2). అందువలన యెహోవా (యెషయా 40:3) లోకమునకు వచ్చునను బైబిలు బోధ గ్రహింపవచ్చు. ఇదిగో, ఆయన యేసే! (మత్తయి 3:3 చూడు.) అప్పుడు, యేసు క్రీస్తు తన తండ్రివంటి స్వభావం గలవాడే. ఆయన దేవునికంటె తక్కువ కాదు, తక్కువ యెహోవా కాదు, స్వయంగా ఉన్నవాడే. ఆయనయందు తమ నమ్మికయుంచువారు, ఎవరి నిరీక్షణ యెహోవా కోసమో వారు ధన్యులు (కీర్తన. 146:5 చూడు). (అయినా తండ్రియే కుమారుడని సూచించడం ఈ వివరణయొక్క ఉద్దేశం కాదు).

## *’ADONAI YAHWEH*: “ప్రభువైన యేహోవా”

దేవుడు “ప్రభువు” లేక “యజమానుడు” అని తొలిసారిగా రికార్డు చేయబడింది ఆది. 15:2లో కనిపిస్తుంది. అబ్రాము దేవుడు *’Adonai Yahweh* అంటే “ప్రభువైన యెహోవా” అని సంబోధించాడు.

బహువచన రూపం *’Elohim* అని ఉపయోగింపబడింది ఘనత, అధికారాన్ని సూచించడానికేగాని, ఎక్కువమంది దేవుళ్లను సూచించడానికి కాదని ముందుగానే సూచింపబడింది. అలాగే అబ్రాము ఆది. 15లో ప్రభువు అనేది కూడా బహువచన రూపమే – హోదా, ఘనత, సమస్తాన్ని ప్రభువును యజమానుడునైనవానికి యిచ్చే గౌరవాన్ని సూచిస్తుంది. “నా” అని సర్వనామాన్ని అబ్రాము హెబ్రీలో ఉపయోగించినప్పుడు, ప్రభువును

యజమానుడునగు యెహోవాకు తన సంపూర్ణ విధేయతను ఒప్పుకొన్నట్టు సూచిస్తుంది.

ఈ సందర్భంలో, తాను అబ్రామునకు బహుమానమిచ్చువాడై ఉన్నట్టు దేవుడు వాగ్దానము చేయగా, ప్రభువైన యెహోవా సమస్తం తన స్వాధీనంలో ఉంచుకున్న వాడైయున్నట్టు గ్రహించాడు. పిల్లలులేని 85 ఏండ్ల ముసలివానికిని, గొడ్రాలుగా ఉన్న 75 ఏండ్ల తన భార్యకును దేవుడు ఎలా బహుమానమిస్తాడని అబ్రాము అడిగాడు. అబ్రాము జీవితంలో అది ఉన్నత స్థానం, మరియు బైబిలు చరిత్రలో, రాత్రి నడకలో, నక్షత్రముల వలె అసంఖ్యాకముగా సంతతితో తనకు బహుమానమిస్తానంటే, అబ్రాము దేవుని నమ్మాడు.

ఏ ప్రభువైన యెహోవాయందు అబ్రాము అంత గాఢంగా నమ్మికయుంచాడో, ఆ ప్రభువైన యెహోవాయందే అబ్రాము యొక్క ఆత్మసంబంధులైన పిల్లలు కూడా విశ్వాస ముంచుతున్నారు. మన ప్రభువైన యేసును మృతులలోనుండి లేపినవాడు ఆయనే. (ప్రభువైన యేసు) "మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతు లముగా తీర్చబడుటకై లేపబడెను" (రోమా 4:24, 25).

## *YAHWEH YIR'EH*: "యెహోవా చూచుకొనును"

తరువాత అబ్రాహాము దేవునికి మరొక పేరును ఉపయోగించాడు, ఆది. 22:14లో: యెహోవా యీరే, "యెహోవా చూచుకొనును." అవసరమయ్యింది ఏదో దానిని దేవుడు దయచేస్తాడని అబ్రాహాము నమ్మాడు.

విశ్వాసంతో నిండుకొనిన అబ్రాహాం, "దేవుడే దహన బలికి గొర్రెపిల్లను చూచు కొనును" అని ఇస్సాకుతో చెప్పాడు (ఆది. 22:8). ఆ సమయంలో మాత్రం గొర్రెపిల్ల ఇస్సాకేనని అబ్రాహాము తలంచాడు. దేవుడు పొట్టేలును ప్రసాదించి ఇస్సాకును విడిచిపెడతాడనే సంగతి అబ్రాహాముకు తెలియదు. దేవుడు ఏమి దయచేశాడో అతడు చూచినప్పుడు – దేవుని కటాక్షాన్ని అనుభవించినప్పుడు – అబ్రాహాము హృదయానికి కలిగిన ఆనందం చెప్పశక్యముకానిదై యుంటుంది. కొండ శిఖరము మీద మరువరాని ఆ చోటుకు యెహోవా యీరే, "యెహోవా చూచుకొనును" అని పేరు పెట్టడాన్ని అర్థం చేసికోవచ్చు. తమ గొప్ప పితరునికి వందలకొలది సంవత్సరాలకు ముందు, దేవుడు ప్రసాదించిన దాని విషయంలో అబ్రాహాము సంతతివారు ఆనందించారు: "యెహోవా పర్వతము మీద అది ప్రసాదింపబడును" అనే సామెతను వారు వృద్ధిచేసినట్టున్నారు. అబ్రాహాము జీవితములో మరువరాని ఆ సంఘటన అతని విశ్వాసాన్ని బలపరచడం మాత్రమే గాక, నాటనుండి అనేకుల నమ్మికను అది బలపరచింది.

### సాధారణమైన దైవ కటాక్షము

సృష్టిలోని తన జీవులన్నిటికి దేవుడు, ఆకాశమునుండి వర్షమును, ఫలవంతములైన రుతువులను అనుగ్రహించుచు, ఆహారమిననుగ్రహించి ఆనందముతో హృదయాలను నింపడం అనేది బాగుగా ఎరిగినదే (అపో. 14:17). ఆకాశ పక్షులకు ఆహారమును, లిల్లీలకు సౌందర్యమునిచ్చినది దేవుడే (మత్తయి 6:25–32). ఆయన కృతజ్ఞతలేని వారికిని దుష్టులకును ఉపకారి (లూకా 6:35). క్రైస్తవుల మీదను క్రైస్తవులు కానివారిమీదను ఆయన తన సూర్యుని ఉదయింపజేస్తున్నాడు. పరిశుద్ధుల చేలమీద ఎలాగో పాపుల చేలపైనను అలాగే ఆయన వర్షాన్ని కురిపిస్తున్నాడు (మత్తయి 5:45). సాధారణమైన తన కటాక్షంలో ఆయన మనుష్యులందరికిని

రక్షకుడైయున్నాడు (1 తిమోతి 4:10).

**ప్రత్యేకమైన దైవ కటాక్షము**

యెహోవా యీరే మనుష్యులందరికి రక్షకుడు మాత్రమే గాక, “విశేషముగా విశ్వాసులకు” ఆయన రక్షకుడైయున్నాడు (1 తిమోతి 4:10). నీతికి తమ్మును తాము అప్పగించుకున్నవారి అవసరతలను ఆయన ముందుగా చూచి, వారికొరకు ఆయన ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తాడు.

బైబిల్లో దేవుడు మనకు తండ్రిగా ప్రాతినిధ్యం చేయబడినందున, ఆయన ప్రత్యేకమైన కటాక్షాన్ని అర్థం చేసికోవాలి. యోగ్యుడైన ఏ తండ్రియు తన పిల్లలకు సాధారణమైన విధానాన్నే ప్రసాదించడు, అంటే కొంత బ్యాంక్ డబ్బు ఉంచి మాయమైపోడు. లోకంలోని మంచి తండ్రులు, పరలోకపు తండ్రివంటి వారుకారు, కాని వారుకూడా వారి పిల్లలలో ప్రతివానికి ప్రత్యేకమైన శ్రద్ధను చూపుతారు.

కొన్నిసార్లు ఆస్తి అనుగ్రహించబడుతుంది. ప్రత్యేకమైన అనుగ్రహం అనగా కొన్నిసార్లు క్రైస్తవులకు యిచ్చే ఎక్కువ జీతాలు కావచ్చు. యథార్థముగా ప్రవర్తించువారికి ఆయన మేలును చేయక మానడు (కీర్తన. 84:11). క్రైస్తవులు ధన సమృద్ధిని, నీతిగా అంగీకరించి దేవుని మహిమకొరకు దానిని వినియోగిస్తుంటే యెహోవా యీరే ఆయన కృపను వారియెడల విస్తరింపజేయగలడు (2 కొరింథీ. 9:8). “విత్తువానికి విత్తనములను తినుటకు ఆహారము దయచేయు దేవుడు ... మీరు ప్రతి విషయములో పూర్ణౌదార్య భాగ్యము గలవారగునట్లు, మీ నీతి ఫలములు వృద్ధిపొందించును” (2 కొరింథీ. 9:10).

కొన్ని సార్లు దుర్దశ అనుగ్రహింపబడుతుంది. దేవుని యొక్క ప్రత్యేకమైన కటాక్షము దుర్దశ కూడా కావచ్చు. సమస్త మనుష్యులయొక్క అవసరతలను ఎరిగిన దేవుడు, తన ప్రేమ, జ్ఞానములను బట్టి, కొన్నిసార్లు, తమకు మేలుకాని విషయాలను లేకుండా చేయవచ్చు. నీతిగల భిక్షగానిని దావీదు ఎన్నడూ చూడలేదు (కీర్తన. 37:25, 26), అయితే ప్రభువైన యేసు చూచారు (లూకా 16:19-31). కొన్ని సార్లు శ్రేష్ఠులైన మనుష్యులకే శిక్షింపబడడం అవసరమైయుండవచ్చు (హెబ్రీ. 12:2-6, 11). ప్రేమించు మన తండ్రి వద్దనుండి శిక్షింపబడడాన్ని అంగీకరించేవాడు ధన్యుడు. తన తండ్రియొక్క అపరిమితమైన శ్రద్ధయందు నమ్మికయుంచిన బిడ్డవలె, దేవుడు ప్రసాదించినది యావత్తు తనకు మేలైనట్టుగా పౌలు సంతోషంతో అంగీకరిస్తున్నాడు:

> నాకు కొదువ కలిగినందున నేనీలాగు చెప్పుటలేదు; నేనేస్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొని యున్నాను. దీనస్థితిలో ఉండ నెరుగుదును, సంపన్న స్థితిలో ఉండ నెరుగుదును; ప్రతి విషయములోను అన్ని కార్యములలోను కడుపు నిండి యుండుటకును ఆకనిగొనియుండుటకును, సమృద్ధికలిగియుండుటకును లేమిలో ఉండుటకును నేర్చుకొనియున్నాను (ఫిలిప్పీ. 4:11, 12).

పౌలు వంటి బలముగల, ప్రకటించాలనే వాంఛగల మనుష్యుడే రెండు సంవత్సరాల పాటు సంకెళ్లతో బంధించబడి చెరసాలలో ఉంచబడ్డాడు. దేవుని ప్రేమించే వారికి సమస్తమును “మేలుకలుగుటకే సమకూడి జరుగుచున్న”వని వ్రాసినవాడు (రోమా 8:28) ఆ చెరసాల వల్ల ఏదో మేలు కలుగుతుందని చూడ జీవించాడు.

> సహోదరులారా, నాకు సంభవించినవి సువార్త మరి యెక్కువగా ప్రబలమగుటకే సమకూడెనని మీరు తెలిసికొనగోరుచున్నాను. ఏలాగనగా నా బంధకములు క్రీస్తు నిమిత్తమే కలిగినవని ప్రేతోర్యమను సేనలోని వారి కందరికిని తక్కినవారి కందరికిని స్పష్టమాయెను. మరియు సహోదరులైన వారిలో ఎక్కువమంది నా బంధకముల మూలముగా ప్రభువునందు స్థిర విశ్వాసము గలవారై, నిర్భయముగా దేవుని వాక్యము బోధించుటకు మరి విశేష ధైర్యము తెచ్చుకొనిరి (ఫిలిప్పీ. 1:12-14).

ఒకని సహవాసికి భయంకరమైన వ్యాధి వచ్చినప్పుడు, లేక కుటుంబానికి మరి ఏదైన ఒక విపత్తు కలిగినప్పుడు, దానిలోనుండి ఏదైనా మేలు కలుగుతుందని నమ్మడానికి గొప్ప విశ్వాసం కావాలి. తాను సహించిన కష్టాలు ఎలాగున్నా, ఏ పరిస్థితినుండైనా మేలే వస్తుందని నమ్మాడు. తన సొంత జీవితంలోనే అది వాస్తవమయ్యేంత దీర్ఘకాలం అతడు జీవించాడు. కొందరు అంత దీర్ఘకాలం బ్రదుకకపోవచ్చు. కాని నిజంగా ప్రభువైన యేసును ప్రేమించే వారికి మేలు కలుగుతుందనే విశ్వాసంతోనే వారు మృతి పొంది ఉండవచ్చు!

కొన్నిసార్లు శోధనలు తొలిగింపబడతాయి. క్రైస్తవులకు ప్రసాదింపబడే ప్రత్యేకమైన కటాక్షంలో, అపవాదిని వారికి దూరంగా ఉంచేది కూడా ఉండవచ్చు. మనలను నిరంతరం కాపాడే దేవుడు, ప్రతి వ్యక్తికి ప్రత్యేకమైన శ్రద్ధచూపు నమ్మదగినవాడై యున్నాడు: సంహించగలదాని కంటె ఎక్కువగా ఆయన క్రైస్తవులను శోధింపబడనీయ్యడు సరిగదా, శోధనతోపాటు తప్పించుకొనే మార్గాన్ని కూడా ఆయన ప్రసాదిస్తాడు (1 కొరింథీ. 10:13). ఎదిరించమనో లేక తప్పించుకోమనో ఆయన క్రైస్తవును బలవంతపెట్టడు, ఈ కార్యములు ప్రతి శిష్యునికి సంబంధించినవి (యాకోబు 4:7); కాని ఎదిరించడానికో లేక తప్పించు కొనడానికో కావలసిన శక్తిని ఆయన లభ్యమయ్యేలా చూస్తాడు. ప్రతి శోధనయు మనిషి వ్యక్తిత్వపు ప్రమాణాలననుసరిస్తుంది.

## ప్రత్యేకమైన కటాక్షము అద్భుతంగా ఉండనక్కరలేదు

యెహోవా యీరేయైన దేవుడు కొన్ని సార్లు అద్భుతరీతిగా జోక్యం పుచ్చుకొన్నా, అద్భుతాలకు ఆయన కరుణాహస్తము పరిమితి చేయబడలేదు. ప్రకృతిలో ఉన్న తన సూత్రాల ద్వారా పని చేసి పరిశుద్ధులకు అవసరమైనవి ప్రసాదించగలడు, వారికి అవసరం లేనివాటిని తీసివేయగలడు.

పొట్టేలు కొమ్ములు పొదలో తగులుకొని యుండడానికి అద్భుతం అవసరం లేదు. నపుంసకునికి తెలిసినంతమేరకు, ఫిలిప్పు తన రథము ప్రక్కకు రావడం సహజమైనదే. పౌలుయొక్క మేనల్లుని ప్రభువు ఉపయోగించుకొని పౌలు హత్య చేయబడకుండ చేయడంలో అద్భుతం ఏమీలేదు. పౌలు శరీరంలో ఉన్న ముల్లును గూర్చి ఏదో అద్భుతముందని ఊహించనవసరం లేదు. వర్షంకొరకు ఏలీయా చేసిన ప్రార్థనకు జవాబు యివ్వడంలో దేవుడు అద్భుతం చేయనవసరం లేదు.

సొలొమోను జ్ఞానం కొరకు చేసిన ప్రార్థన అద్భుతంగా యివ్వబడింది, ప్రార్థన ద్వారా నేడు ప్రసాదింపబడుతున్న జ్ఞానం ప్రకృతి బద్ధమైన సూత్రాలమీద అనుగ్రహింప బడుతుంది (యాకోబు 1:5-7). పేతురు చెరసాలలోనుండి విడిపించబడడం అద్భుతంతోకూడిందైనా, క్రీ.శ. 96లో నెర్వా చక్రవర్తియొక్క అనుమతితో యోహాను డొమీషియన్‌చే వేయబడిన ద్వీపాంతరపు

ఖైదీనుండి తప్పింపబడింది అద్భుతరీతిగా కాదు. బైబిలు అద్భుతాలు గతించిపోయినంత మాత్రాన, దేవుని ప్రత్యేకమైన కటాక్షాన్ని గురించి క్రైస్తవుడు నిరాశపోనక్కరలేదు.

**ప్రత్యేకమైన కటాక్షానికి ప్రధానమైన ఉదాహరణలు**

దేవుడు పాపమును భరించువానిగా యేసును ప్రసాదించడమే ప్రత్యేకమైన కటాక్షానికి ప్రధానమైన ఉదాహరణ. అబ్రాహాము దారుణమైన అవసరతలో ఉండగా యెహోవా యీరే పొట్టేలును ఏలా ప్రసాదించాడో, అలాగే సమస్త మానవాళి భయంకరమైన అవసరతలో ఉండగా యెహోవా యీరే దేవుని గొర్రె పిల్లను ప్రత్యేకమైన విధానంలో ప్రసాదించాడు. అబ్రాహాము ఎలా పొట్టేలును సద్వినియోగం చేసికొని దాన్ని ఉపయోగించు కొనవలసి ఉంటుందో, అలాగుననే పాపక్షమాపణ, ఆనందము పాపపు ఆత్మకు రాకముందు దేవుని యొక్క చెప్పనశక్యమైన కరుణాధారమైన వరమును సద్వినియోగం చేసికోవాలి.

మనుష్యులందరి కొరకు సాధారణంగా ఉన్న కటాక్షం దేవునికి, తన పిల్లలపట్ల ఉన్న ప్రత్యేకమైన శ్రద్ధను తొలిగించదు. ప్రతివానికి ఏది అవసరమో, సంతోషకరమైనదో లేక దుఃఖకరమైనదో ఆయన ప్రసాదిస్తాడు. అద్భుతముల కాలము గతించిపోయినంత మాత్రాన, దయగల యెహోవా యీరే యొక్క సర్వశక్తి తన పిల్లలయొక్క అవసరతలను, సంతోషాన్ని చూడకుండా పోదు.

## *YAHWEH NISSI*: "యెహోవా ధ్వజము"

యిత్రోయొక్క మందలను తోలిన మోషేయొక్క కర్ర చాల ప్రఖ్యాతి గాంచింది. మోషే దానిని నేలమీద పడవేసినప్పుడు, దేవుని శక్తి దానిని పాముగా మార్చింది (నిర్గమ. 4:3). అతడు దానిని తిరిగి తీసికొన్నప్పుడు తిరిగి కర్ర అయ్యింది. దేవుడు నిజంగా మోషేకు ప్రత్యక్షమయ్యాడని హెబ్రీయులను ఒప్పించడానికే ఈ అద్భుతమైన శక్తి. ఈ అద్భుతం చేయబడినప్పుడు, జనులు విశ్వసించి, తమ తలలువంచి, (ఆరాధించారు) నమస్కరించారు.

అదే కర్ర దేవునికి లోబరచుకోమని ఫరోను ఒప్పించడంలో విజయాన్ని సాధించలేక పోయినట్లుంది (నిర్గమ. 7:10). మోషే అహరోనుల ద్వారా అదే కర్రను సాధనంగా ఉంచుకొని – దేవుడు నీటిని రక్తంగా మార్చాడు, కప్పలు విస్తరించేలా చేశాడు, ధూళిని పేలుగా చేశాడు, (లేక ఇసుకను ఈగలుగా) ఉరుములు, వడగండ్లు భూమిమీద అగ్నిలా కలిగించాడు, మరియు మిడతల తెగులును రాజేశాడు (నిర్గమ. 7:15–10:13). మూడు దినాల కటిక చీకటిని కమ్మించడంలో కూడ దాని పాత్ర ఉండవచ్చు. మోషే తన కర్రనెత్తి చెయ్యి చాపగా ఎర్ర సముద్రం విడిపోయింది. ఎర్ర సముద్రాన్ని మూసివేయడానికి అదే పద్ధతి ఉపయోగింపబడినట్టుంది. అప్పుడు, అరణ్యంలో, మోషే కర్రతో బండను కొట్టగా దప్పికగొనిన జనులు తృప్తి పొందునట్టుగా దానిలోనుండి నీరు ఉబికింది (సంఖ్యా. 20:11).

ఇశ్రాయేలీయులు ఎదిరించబడినప్పుడు, మోషే తన కర్రను పైకి ఎత్తినప్పుడు, దేవుని ప్రజలు యుద్ధాన్ని జయిస్తున్నారు. మోషే చేతులు బరువెక్కినప్పుడు, విశ్రాంతికొరకు క్రిందికి దించేవాడు, అప్పుడు శత్రు సైన్యం గెలిచింది. అహరోను హోరుల సహాయంతో దేవుని ప్రజలకు విజయం కలిగింది. మోషే కూర్చుండి యుండగా, అహరోను హోరులు అతని యిరువైపుల నిలిచి సూర్యాస్తమయమగువరకు, వారిరువురు అతని చేతులు ఎత్తి పట్టారు. దేవుడైన యెహోవావలన వారికి కలిగిన విజయానికి జ్ఞాపకార్థముగా, మోషే బలిపీఠాన్ని కట్టి

దానికి (*Yahweh Nissi* యెహోవా నిస్సీ) “యెహోవా నా ధ్వజము” అని పేరు పెట్టాడు (నిర్గమ. 17:15). ఇంకను అనేక పనులకొరకు ప్రయోజనకరమైన ఆ కర్రను, మోషే *nes* - ధ్వజము, జెండా, గురుతు అని యిప్పుడు పిలిచాడు. ఈ విధంగా ఇశ్రాయేలీయులు యుద్ధాన్ని వారి సొంత శక్తివలన జయింపలేదు, కాని దేవుడే వారికి విజయాన్ని దయచేశాడు.

అలాగే, పాపముమీద విజయాన్ని ధ్వజముయొక్క (*nes*) ఉదాహరణలో సూచింపబడింది. “ఆ దినమున ప్రజలకు ధ్వజముగా నిలుచుండు యెష్షయి వేరు చిగురునొద్ద జనములు విచారణ చేయును; ...” అని ప్రవచింపబడింది (యెషయా 11:10). ఇశ్రాయేలును, దేశములును తనచుట్టు పోగౌనట్టుగా, దేవుడు క్రీస్తును ధ్వజముగా నిలిపాడు (యెషయా 11:12). స్తంభంమీద నిలబెట్టిన యిత్తడి సర్పము, మేకులతో సిలువకు కొట్టబడిన క్రీస్తు ప్రభువునకు సూచనగా ఉంది (సంఖ్యా. 21:8, 9; యోహాను 3:14). “నేను భూమిమీదనుండి పైకెత్తబడినయెడల అందరిని నాయొద్దకు ఆకర్షించు కొందునని” ప్రభువు చెప్పినప్పుడు, *nes (nasas* నుండి, అంటే, “పైకెత్తబడు,” హెచ్చింపబడు, లేపబడు అని అర్థమిచ్చే) భావాన్ని రక్షకుడు పలికాడు (యోహాను 12:32). అమాలేకీయులపై కలిగిన విజయమును మించినది, పాపము, సమాధి అనేవాటిపై ప్రభువైన యేసు యొక్క విజయము గొప్పది. ఆయన కూడా యెహోవా నిస్సీ, “యెహోవా ... నా ధ్వజము.”

## *YAHWEH SHALOM*: “యెహోవా సమాధానమై ఉన్నాడు”

దేవుని దూతను ముఖాముఖిగా చూచినట్టు గిద్యోను గ్రహించినప్పుడు (న్యాయాధి. 6:22), అతడు భయపడి చావవలసినవాడై ఉన్నాడు. “ –నీకు సమాధానము, భయపడకుము, నీవు చావవని” చెప్పి దేవుడు అతని ప్రాణాన్ని మిగిలించగా, గౌరవముతో కూడిన గిద్యోను ఒక బలి పీఠమును కట్టి దానికి *Yahweh Shalom* “యెహోవా సమాధాన కర్తయను పేరుపెట్టెను” (న్యాయాధి. 6:24).

పాపులంగా మనం మన పాపములలో చనిపోకుండునట్లుగా, సమాధాన కర్తయగు అధిపతి తన సిలువ రక్తమువలన మనము చావకుండునట్లు సమాధానపరచడానికి గాను దేవుడు ఆయనను పంపాడు. దీనితోపాటు, *Yahweh Shalom* “సమాధాన కర్తయగు దేవుడుగా,” ఆయన చిత్తాన్ని జరిగిస్తూ ప్రతి సత్కార్యం విషయం మనం పరిపూర్ణుల మగునట్లు ఆయనను మృతులలోనుండి వెలుపలికి తెచ్చాడు.

## *YAHWEH TSEBA'OTH*: “సైన్యములకధిపతియగు యెహోవా”

*Yahweh Tseba'oth*, “సైన్యములకధిపతియగు యెహోవా,” అనే ప్రయోగం ప్రకృతిలోను, మానవ బలగాలలోను, దేవుని స్వాధీనంలో ఉన్న కోట్లకొలది దేవదూతల మధ్యను అనేక సంగతులను సూచిస్తుంది. ఆయన ఆజ్ఞాపించిన దానిని జరిగించడానికి సంసిద్ధంగా ఉన్న అనేకులను సూచించుతూ ఆయన ఆధీనంలోనున్న అపరిమితమైన శక్తిని యిది వర్ణిస్తుంది. “నీవు కత్తియు ఈటెయు బల్లెమును ధరించుకొని నా మీదికి వచ్చుచున్నావు అయితే నీవు తిరస్కరించిన ఇశ్రాయేలీయుల సైన్యములకధిపతియగు యెహోవా పేరట నేను నీమీదికి వచ్చుచున్నాను” అని దావీదు గొల్యాతుతో పలికినప్పుడు ఈ స్వరూపం వర్ణించబడింది (1 సమూ. 17:45). ఈ దేవుడే సూర్య చంద్ర నక్షత్రాల కును – “వాటి సర్వ సమూహమునకును” ఆయన

ఏలికయైయుంటాడు (ద్వితీయో. 4:19; కీర్తన. 33:6). అసంఖ్యాకములగు దేవదూతలచేత ఆయన నిరంతరం స్తుతింపబడుతూ సేవింపబడుతూ ఉంటాడు (ఆది. 32:1, 2; కీర్తన. 103:20, 21; 148:2; ప్రకటన 5:11).

క్రొత్త నిబంధనలో, *Tseba'oth* అనే పదం తొలి రెండు సార్లు రోమా 9:29లో కనిపిస్తుంది, అక్కడ అది "Sabaoth" అని వ్రాయబడింది. యెషయా 1:9నుండి పౌలు కోట్ చేస్తూ, "సైన్యములకధిపతియగు ప్రభువు" అని ప్రయోగించాడు. సైన్యముల కధిపతియను ఈ వర్ణన, అపరిమితమైన సాధనములుగల దేవుని సూచిస్తుంది. సందర్భాన్ని బట్టి, నాశనమునుండి ఇశ్రాయేలీయులలో శేషమును మిగిల్చి, అన్య జనులను తన జనులుగా స్వీకరించడాన్ని గూర్చి చెప్పబడినట్టు గ్రహించగలము. దేవునిమీద కట్టుబాటు విధించగల వాడెవడును లేడు.

*Yahweh Tseba'oth* అనే పాత నిబంధన ప్రయోగం క్రొత్త నిబంధనయందు యాకోబు 5:4లో "సైన్యములకు అధిపతియగు దేవుడు" మోసముగా బిగబట్టిన కూలి విషయం సరిచేస్తాడని చదువుతాం.

## *YAHWEH TSIDQENU*: "యెహోవా మన నీతి"

నీతిగా ప్రభువైన యేసుపై ఒకడు సంపూర్తిగా ఆనుకొనడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటాడో, అప్పుడు ప్రవచనపు వాక్కు ప్రకారం *Yahweh Tsidqenu*, "యెహోవా మన నీతి"యని దేవుని స్తుతించడానికి అతడు సిద్ధంగా ఉంటాడు: యిర్మీయా 23:6లో, (క్రీస్తును గూర్చిన ప్రవచనం యిలా అంటుంది) "అతని దినములలో యూదా రక్షణనొందును, ఇశ్రాయేలు నిర్భయముగా నివసించును, 'యెహోవా మనకు నీతి' యని అతనికి పేరు పెట్టుదురు." ఇది జరగాలంటే, ఒకడు తన సొంత నీతిని నమ్ముకొనక యుండాలి (తీతు 3:5 చూడు), అది మురికి గుడ్డలుగా భావించాలి (యెషయా 64:6). అతిశయించువాడు ప్రభువునందే అతిశయించునట్లు రక్షింపబడినవానికి ప్రభువైన యేసు, "జ్ఞానమును నీతియు పరిశుద్ధతయు విమోచనమునాయెను" (1 కొరింథీ. 1:31). ఆయన పాపమెరుగనివాడైనా, మనము ఆయనయందు దేవుని నీతిగా తీర్చబడునట్లు సిలువపై క్రీస్తును దేవుడు పాపముగానే చూచాడు. అలా ప్రభువైన యేసు మన పాపములను భరించువాడాయెను (2 కొరింథీ. 5:21). ఆయన అపరాధ పరిహారార్థ బలియైనప్పుడు (యెషయా 53:10), కల్వరిలో మనయందరి దోషమును దేవుడు ప్రభువైన యేసుమీద మోపాడు (యెషయా 53:6). "యెహోవా మన నీతి" అని యేసును గూర్చిన యిర్మీయా ప్రవచనము, క్రీస్తు యొక్క సాటిలేని నీతియందు స్పష్టంగా నెరవేర్చబడడాన్ని పౌలుయొక్క గ్రహింపునందు కనుగొంటాం:

> ... నిశ్చయముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతి శ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను. క్రీస్తును సంపాదించుకొని, ధర్మశాస్త్ర మూలమైన నా నీతిని గాక, క్రీస్తునందలి విశ్వాసమువలననైన నీతి అనగా విశ్వాసమును బట్టి దేవుడు అనుగ్రహించు నీతిగలవాడనై ఆయనయందు అగపడు నిమిత్తము ... సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాము (ఫిలిప్పీ. 3:8, 9).

## సూచనలు

[1]"యెహోవా" అనే నామము మానవ పెదవుల మీద తొలిగా హవ్వచేత ఉచ్చరింపబడినట్లు దాఖలు చేయబడింది (ఆది. 4:1). షేతు కాలంలో సాధారణంగా జనుల మధ్య అది వాడబడినట్లుంది (ఆది. 4:26). అబ్రాము (ఆది. 15:2), అతని సేవకుడు (ఆది. 24:12), లాబాను బెతూయేలులు (ఆది. 24:50), అబీమెలెకు (ఆది. 26:28), యాకోబు (ఆది. 28:16) మరియు రాహేలు (ఆది. 30:24) అనేవారు ప్రత్యేకంగా వాడినట్లు చెప్పబడింది.